



## జయదేవ్ కార్టూన్లు






సాదా సీదాగా రజతోత్సవ సంవత్సరం దాటిపోదాం అనుకున్నా, ఓ ఆత్మీయ మిత్రుడి పట్టుదల కారణంగా రజతోత్సవ సంచికకు శ్రీకారం చుట్టక తప్పలేదు. ఒకసారి అంకురార్పణ జరిగిన తర్వాత ఆలోచనల పరిధి పెరిగి ఆ ప్రయత్నం వటుడింతై అన్న చందాన విస్తృతమైపోతోంది.

కేవలం కొన్ని ప్రముఖ రచనలను గుదిగుచ్చి తయారు చేయడం ఇలాంటి సందర్భాలలో పరిపాటి. అలా కాకుండా పాతికేళ్ల 'రచన' ప్రస్థానాన్ని సవివరంగా అవలోకనం చేయాలన్నది మా అభిలాష!

✪ ✪ ✪

ఈ పాతికేళ్లలో 'రచన'ను సుసంపన్నం చేసిన వారెందరెందరో ...... వారందర్నీ సూచనామాత్రంగానైనా పేరు పేరునా తలచుకోవడం మా విధి, విద్యుక్తధర్మం!

ఈ సంపుటిలో గత పాతికేళ్లలో అందించిన శీర్షికల నమూనాలు; కొన్ని విలక్షణ రచనలు; కథలు; కార్టూన్లు; రంగుల బొమ్మలు; మరింకెన్నెన్నో విశేషాలు దర్శనమిస్తాయి. ఏతావాతా 294 సంచిక (1,224 రంగుల పేజీలతో కలిపి మొత్తం 30,440 పేజీలు)లలో ప్రచురింపబడిన రచనా సంపదను కేవలం 1200 వందల పేజీలలో చూపించ బూనడం అసాధ్యమే అయినా కొంతలో కొంతయినా సాధ్యమనిపించేలా చేయగలమనుకుంటున్నాము.

'రచన' ఎందరో నూతన రచయితలతో సహా రచయితలుగా రూపాంతరం చెందిన పాఠకులకు వేదిక అయింది. వారందరూ ఈనాటికీ సాహితీ సేవను కొనసాగిస్తున్నారు. అలాంటి వారి కథలూ తప్పక ఉంటాయి. ప్రత్యేక కారణాల నేపథ్యంలో ఎంపిక చేయబడిన కొందరు ప్రముఖుల కథలు కూడా ఉంటాయి.

ప్రారంభం నుంచీ 'రచన'తో మమేకమై విడదీయరాని అనుబంధమేర్పరచుకున్న ఇద్దరు ప్రముఖ రచయితల విపులమైన విశ్లేషణాత్మక వ్యాసాలు రెండు 'రచన' పాతికేళ్ల ప్రస్థానాన్ని సవివరంగా పరిచయం చేస్తాయి.

అలనాటి సాహితీ దిగ్గజాల సమూహ ఛాయాచిత్రాలు రెండు అదనపు ఆకర్షణ!

శ్రీపాద లాంటి సుప్రసిద్ధులైన కొందరు ప్రముఖ రచయితల అపురూప ఉత్తరాలు మరీ ప్రత్యేకం!

పద్దెనిమిదేళ్ల తర్వాత ఓ ప్రముఖ రచయిత రాసిన సరికొత్త కథ మరో విశేష ఆకర్షణ అయే అవకాశం మెండుగా ఉంది,

ఎవరూ ఊహించలేని ఒక 'విశేష విభాగం' కూడా ఈ సంపుటిలో చోటుచేసుకోగలదనుకుంటున్నాము.

✪ ✪ ✪

స్కూలు పిల్లలు పరీక్షలకు ముందు పాఠాలన్నీ రివిజన్ చేసిన విధంగా పాతికేళ్ల 'రచన' సంచికలన్నింటినీ తీరుబడిగా, జాగ్రత్తగా తిరగేయడం జరిగింది. 2003కి ముందు (స్వంత కంప్యూటర్ లేని కారణంగా) సంచికల నుంచి రజతోత్సవ సంచికకు ఎంపిక చేసిన రచనలను టైప్‌సెట్టింగ్ చేయించే కార్యక్రమం నడుస్తోంది. అలాగే వాటికి సంబంధించిన చిత్రాలను స్కాన్ చేయడం కూడా జరుగుతోంది. సంపుటి తయారీలో జాప్యానికి ఈ పనులు ముఖ్య కారణం.

✪ ✪ ✪

**పునర్నిర్వచించుకున్న ప్రణాళిక ప్రకారం ఇప్పటికి సంపుటి తయారీలో 48% పని పూర్తయింది.**

**ప్రతీ నెలా ఈ శాతం వివరం ప్రకటించగలము.**

**ఏవిధమైన రాజీ పడకుండా వీలైనంత త్వరగా 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'ని**

**తయారించి రచనాభిమానులకు అందజేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతోందని మనవి!**

**పాతికేళ్ల 'రచన' కృషికి దర్పణం పట్టడం మా వంతు!**

**ఒక పత్రిక రజతోత్సవ సంపుటి ఇలా కూడా ఉంటుందా అన్న చందాన ఆశ్చర్యపోవడం మీ వంతు!**

సంపుటి : 17
సంచిక : 3
జూన్ : 2017

# రచన
ఇంటింటిపత్రిక

301

పేజీలు : 100
వెల :
` 30/-

ముఖచిత్రం :: అష్టవిధ నాయికలు - 5. కలహాంతరిత :: చిత్రకారుడు : బాపు

చిరునామా : 1-9-286/2/P; "యద్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
ఇ-మెయిల్ : రచనపత్రిక@జిమెయిల్.కామ్ :: దర్శించండి : డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు.రచన.నెట్

## కథ-కమామీషు

సంపాదకీయం 5

### 'బాపు స్మరణీయం'

పేజీలు : 96 – 98
✪ కలహాంతరిత : దేవులపల్లి కృష్ణశాస్త్రి

### సీరియల్ రచనలు

గగనానికి ఇలకూ బహుదూరం
– వసుంధర 11
డింకనేష్ – కవన శర్మ 32
జస్టిస్ ఫర్ సేల్ (అమ్మకానికి న్యాయం)
– బీనాదేవి 49

### శీర్షికలు

పజిలింగ్ పజిల్ – 301 – నిర్వహణ : సుధామ 8
కిరణ్‌ప్రభ కవిత – కరుణాకర్ రేఖాచిత్రం 7
సాహితీ వైద్యం – వసుంధర 59
ఫేమిలీ ఆల్బమ్
– మల్లాది వెంకట కృష్ణమూర్తి 81
ఉత్తరరచన 90

### కథలు

*కథాపీఠం కథ ...*
సె(సొ)ల్లు గోల
– మొలుగు కమలాకాంత్ 20
చిదంబర జాలం – సింహప్రసాద్ 24
హామీపత్రం – సీతాసత్య 41
భోజనప్రియుడు – పి.వి. శేషారత్నం 44
*సరికొత్త రచయిత కథావాహిని : మంగమ్మత్త కథలు*
మాయాబజార్లో మిస్సయ్యా!
– దీపక్ కుమార్ రెబ్బాప్రగడ 55
*ఈ నెల ప్రత్యేక బహుమతి పొందిన కథ ...*
మట్టి పరిమళం – అవధానుల విజయలక్ష్మి 65
సరస్వతీ నమస్తుభ్యం
– పోలాప్రగడ జనార్దనరావు 75

### కార్టూన్లు

జయదేవ్ : 2 :: బాల : 99

**వచ్చే సంచికలో కథకులు**

**పి.వి.డి.ఎస్. ప్రకాష్ : నాదెళ్ళ అనూరాధ : వురిమిళ్ళ సునంద తదితరులు**

ది వ్యూస్, ఒపీనియన్స్ ఎక్స్‌ప్రెస్‌డ్ అండ్ స్టేట్‌మెంట్స్ మేడ్ బై ది రైటర్స్, ఆథర్స్ అండ్ రీడర్స్ నీడ్ నాట్ నెససరిలీ బి దోస్ ఆఫ్ ది ఎడిటర్ అండ్ మేనేజిమెంట్ ఆఫ్ రచన ఇంటింటి పత్రిక. ఆల్ డిస్ప్యూట్స్ విల్ కమ్ అండర్ ది ఎక్స్‌క్లూజివ్ జ్యూరిస్‌డిక్షన్ ఆఫ్ రెస్‌పెక్టివ్ కోర్ట్స్ అండ్ ఫోరమ్స్ సిట్యుయేటెడ్ ఇన్ హైదరాబాద్ సిటీ ఓన్లీ.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా




రచయితలచే నిర్వహింపబడుతున్న ఏకైక పత్రిక!


**'రచన' కార్యాలయం**

**చిరునామా**
1-9-286/2/పి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500

✪ ✪ ✪

***సంపాదకుడు***
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
***అసోసియేట్ ఎడిటర్***
'హంసలేఖ'


# సంపాదకీయం

**ఇండియా పోస్టు వారి లీలలు :** మే నెల సంచిక పోస్టు చెయ్యడానికి వెళ్లినప్పుడు 'ఇదేమిటి ప్రతి ఊరికీ బరువు రాసేరు?' అనడిగేరు. 'ఇదివరలో మీరే ఆ వివరాలు రాయ మంటే రాస్తున్నాం, మాకు పనెక్కువయినా' అన్నది జవాబు. 'ఒక్కో ఊరి కట్టకీ కలిపి స్టాంపులు అతికిస్తున్నారా?' అన్నది మరో ప్రశ్న. 'మీ సార్టింగ్ మేము చేసి ఇస్తున్నాం. ఒకో కవరుకీ రు.0-75 స్టాంపులు అంటిస్తున్నాం' అని అరటి పండు ఒలిచి నోట్లో పెట్టినట్లు చెబితే ఏమనుకున్నారో ఏమో ఊరకుండి పోయేరు.

హైదరాబాదులో రు. 0-25 స్టాంపుల కరువు కారణంగా విశాఖలో 'రచన' రచయిత, రచనాభిమాని మార్రెల్ల మల్లిఖార్జున రావు *(ఛాయామల్లిక్)* గారి ద్వారా ఓ ప్రయత్నం చేస్తే, మూడు నెలల కృషితో, ఆయన చాలా శ్రమ తీసుకుని ఓ పది వేల స్టాంపులు సంపాదించి పంపించారు.

ఈ సందర్భంలో కొత్త నోట్ల లభ్యత ప్రహసనం మరోసారి గుర్తుకొచ్చింది.

**చందాదారుల చందాకాలపరిమితి :**

గత సంచికలో చందాదారుల కాలపరిమితిని రేషనలైజ్ చేసే కార్యక్రమంలో భాగంగా రు. 450/- పంపమని కొందరు చందాదారులను కోరడం జరిగింది. ఆ ప్రకటనలో వారి చందా కాలపరిమితి రాబోయే కొద్ది నెలలో పూర్తవుతుందని పేర్కొన్నాము. కానీ కొందరు తమ చందా కాలపరిమితి ఇంకా ఉందికదా అని అడిగేరు. వారికి వివరణ ఇవ్వడం జరిగింది. ఈ నెల అదే ప్రకటను మరింత వివరణాత్మకంగా ఇచ్చాము. జాబితానూ అప్‌డేట్ చేయడం జరిగింది. వీరందరూ జూన్, 20 లోపు స్పందిచగలనే ఆశాభావంతో ఉన్నాము.

**ఇన్ని వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం :**

మన నాయకులు ఫలాని పనికి ఇన్ని వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం అంటూ ఉండడం మనందరికీ తెలిసిందే! కానీ 'ఆ డబ్బు విలువకు సరితూగే నాణ్యమైన పని చేయిస్తాం' అని మాత్రం ఎప్పుడూ చెప్పిన పాపాన పోలేదు. ఓ చిన్న ఉదాహరణగా హైదరాబాద్ రోడ్లను తీసుకోవచ్చు. ప్రతీ ఏడాదీ కేవలం రోడ్ల మీది గుంతలు పూడ్చటానికే కోట్లు ఖర్చు చేస్తున్నాం అంటుంటారు. ఆ రోడ్లు వేసిన గుత్తేదారులదే ఆ గుంతలను పూడ్చే బాధ్యత అని, ప్రభుత్వ ఖర్చు లేకుండా ఆ పని ఎందుకు చేయించరో అన్నది బేతాళ ప్రశ్న! ఇలాంటి సందర్భాలలోనే *'అధికారుల, గుత్తేదారుల కుమ్మక్కు'* అన్న మాటలు వినవస్తుంటాయి. ఆ ఖర్చు *'టాక్స్ పేయర్స్ మనీ'* నుంచి చేయబడుతుందన్న అవగాహన పెరిగితేగానీ సామాన్యుడిలో చైతన్యం రాదు... అప్పటిదాకా ఎక్కడ వేసిన గొంగళీ అక్కడే!

**వ్యంగ్య చిత్రకారుల భవిష్యదర్శనం :**


*'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'* కోసం చాలా ఏళ్లుగా ప్రోగుపడి రెండు అట్టపెట్టెలలో ఉన్న కార్టూన్లను ఎవరివి వారికిగా సార్ట్ చేస్తున్నప్పుడు వ్యంగ్య చిత్రకారులు కొందరు భవిష్యత్తును ఎంత బాగా దర్శించారో అనిపించింది. 90లలో ప్రచురింపబడిన అవి ఆనాటికి అప్పుడప్పుడే ప్రాచుర్యం పొందుతున్న కార్డ్‌లెస్ ఫోన్లు, టెలివిజన్ లాంటి విషయాల మీద వేయబడ్డాయి. అవి మరలా చూస్తే ఈనాడు మనం రోజూ చూసే సన్నివేశాలేగా అనిపిస్తుంది. అలాంటివన్నీ రజతోత్సవ సంపుటిలో మరోసారి చూడవచ్చును. మచ్చుకి అలాంటి కార్టూనొకటి 99వ పేజీలో చూడగలరు!

**301**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# కిరణ్ ప్రభ చిటారుకొమ్మ చిరునామా

అముద్రిత (2006) కవితా సంపుటి (కవితాసంపుటి)



రేఖాచిత్రం

## కవితల నెగళ్ళు

నీ జ్ఞాపకాల చినుకులలో తడిసిన
నా వూహల విహంగాలు
ఈ కవితల నెగళ్ళ చెంత
చలి కాచుకుంటున్నాయి... నేస్తం...!

*(అగస్ట్ 1985)*

# 'రచన' రజతోత్సవం సందర్భంగా రచనాభిమానులకు చిరు (ఖరీదైన) కానుక!

గత ఏడాది కాబోలు ఒక రచనాభిమాని వచ్చి మా ఆఫీసులో చెల్లాచెదురుగా పడి ఉన్న పాత 'రచన' సంచికలు చూసి నొచ్చుకుని, 'ఎందుకండీ ఇలా పడేశారు?' అనడిగేరు.

'సెట్‌లు చేయడానికి వీలుకానివివి. పారేయలేక ఇలా ఉంచేను' అని చెప్పడం జరిగింది.

ఆయన వాటిలోంచి ఓ డజను సంచికలు ఎంచి తీసుకుని రు. 2,000/- ఇచ్చేరు.

'వాటి ఖరీదు అంత కాదండీ' అంటే, 'పాత బంగారం ఖరీదు ఎక్కువే కదండీ!' అని రిటార్ట్ ఇచ్చేరు.

'అయితే మీరిచ్చిన సొమ్మును ప్రస్తుతం తలపెట్టిన 'బాపు బొమ్మలతో ఆంధ్రపత్రిక కథలు' అనే భారీ సంకలనానికి వినియోగిస్తాను' అని అనడంతో, ఆయన, 'భేషుగ్గా ఉంది మీ ఆలోచన. నాలాంటి అభిమానులు చాలామంది ఉంటారు. వారికీ ఈ ఆలోచన చేరవేయండి. ఎందరు ముందుకొచ్చినా వేణ్ణీళ్లకు చన్నీళ్లు కదా!' అన్నారు.

'స్వచ్ఛ భారత్', 'స్వచ్ఛ హైదరాబాద్' సాకారం కావాలంటే ముందు మన ఇంటిలో కొంతలో కొంతైనా స్వచ్ఛత తీసుకురావాలనే ఉద్దేశ్యంతో మా కార్యాలయాన్నీ, ఇంటినీ సాధ్యపడిన మేరకు సర్దుకునే ప్రయత్నం చేస్తూండగా, 1992 నుంచీ పోగుపడి ఉన్న పాత 'రచన' సంచికలను నెల వారీగా వేరుచేసి ఉంచడం సాధ్యపడింది. అప్పుడు పైన ఉదహరించిన రచనాభిమాని చేసిన హితోపదేశం గుర్తుకు వచ్చింది. దాని ఫలితమే ఈ ప్రకటన!

✪ 12 (సాదా + ప్రత్యేక) సంచికలు రు. 1000/- కి అందజేయగలం.

✪ ఈ అవకాశం దీపావళి, 2017 వరకు మాత్రమే!

✪ ఈ పన్నెండు సంచికలూ వరుస క్రమంలో ఉండవు. కిచిడీ సంచికల సెట్‌లన్నమాట!

✪ 'రచన' చందాదారులు, ఉజ్జాయింపుగా, ఏ సంవత్సరం నుంచి 'రచన' తెప్పించుకుంటున్నారో తెలియజేస్తే ఆ తర్వాతి పాత సంచికలు పంపకుండా ఉండడానికి వీలవుతుంది.

✪ ఒకరు ఒకసారి ఒక సెట్ తెప్పించుకున్న తర్వాత మరో సెట్ కావాలనుకున్నప్పుడు, వారు ఇంతకు ముందు అందుకున్న 12 సంచికల వివరాలు తప్పనిసరిగా తెలియజేయాలి. లేదంటే అందుకున్న సంచికలే మళ్లీ అందుకునే ప్రమాదముంది.

✪ ఒకేసారి నాలుగైదు సెట్‌లు అందుకోదలచిన వారు అందుకు సరిపడినన్ని 'వేలు' పంపాల్సి ఉంటుంది.

✪ అభ్యర్థన అందిన పక్షం రోజులలో 12 సంచికలూ రిజిష్టర్డు పోస్టులో పంపబడతాయి.

✪ ఈ సందర్భంగా మరిన్ని వివరాలు కావాలనుకున్న వారు ఫోన్(040- 2707 1500)లో సంప్రదించగలరు.

పోస్టల్ ఖర్చులు మావే! వి.పి.పి. పద్ధతి మనుగడలో లేదు.

మల్టీ-సిటీ చెక్/డిడి టు బి డ్రాన్ ఇన ఫేవర్ ఆఫ్ 'ఎమ్/ఎస్. రచన'

పేయబుల్ ఎట్ హైదరాబాద్ అండ్ సెంట్ టు :

1-9-286/2/పి, విద్యానగర్, హైదరాబాద్ - 500 044

# ఉత్తర రచన

నమస్కారములు! ఏ లెక్క ప్రకారం రూ. 2800/- గణించి చెక్కు పంపించానో కానీ... ఒక లెక్క ప్రకారం పంపినట్లు జ్ఞాపకం. నా లెక్క తప్పయినా... ఎక్కువగా ఉన్నందుకు చెక్కును తిప్పి పంపడం ఆశ్చర్యం కలిగించింది. ఈ కాలంలో ఆ విధంగా డబ్బును తిప్పి పంపే వాళ్ళుండటం అత్యంత అరుదు - నిస్సందేహంగా మీరు 'అరుదైన వ్యక్తే'!

ఇక 'రచన' రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి గురించి ... కొత్త పెళ్ళాం గురించి ఎదురు చూసినట్లుగా... ఎదురు చూస్తున్నాం. "మాకూ ఒక కాపీ రిజర్వు చేయండి". మీరు పంపించమంటే రూ. 3500/-లకు చెక్ పంపించగలను. ఫోనులో కూడా నిర్ధారించుకుంటాను.

'రచన' గురించి ప్రత్యేకంగా చెప్పాల్సింది ఏమీ లేదు, ప్రతి సంచికా ప్రత్యేక సంచికనే, నా అశ్రద్ధకు. ఒక మిత్రుని అశ్రద్ధ తోడు కావడంతో... 'రచన' చందా రెనివల్ జరగక పోవడంతో అనుభవించిన బాధ అంతా ఇంతా కాదు.

ఇది... ఒక రకంగా 'విరహ బాధ' లాంటిదే! 'రచన' మీద... దానికి కర్త... కర్మ... క్రియ అయినా మీతో ఈ నాలుగు మాటలు పంచుకోవాలని... ఒక ఆనందం.

పాత సంచికలు అందాయి. పాత సారాయిలా 'మధు' రంగా ఉన్నాయి.

- దేవరాజు విష్ణువర్ధన్ రాజు (హైదరాబాదు)

*(చందాదారుల నుంచి ఒక రూపాయి కూడా ఎక్కువ తీసుకో కూడదన్నది మా పద్ధతి. ఇదే మాట వేరెవరితోనో అంటే 'మరి పోస్టులో కాపి అందలేదంటే మరో కాపి పంపుతారు కానీ పైసలు తీసుకోనంటారు. మీకో పద్ధతి - మాకో పద్ధతా?' అంటూ చెరిగేసేరు. పొరపాటు ఎవరిదైనా చందాదారులకు కాపి అందించడం మా బాధ్యతగా భావిస్తాము. 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' కోసం మేం పంపమని అడగడం అంటూ ఉండదు. కావాలనుకున్న వారు ప్రకటించిన మద్దతు ధర పంపి సొంతం చేసుకోవడమే!* - సం॥)

2017, మే నెల 'రచన'లో అనువాద కథ 'అద్వైతం' చాలా బాగుంది. నేటి కథా సాహిత్యానికి ఒక మెట్టు పైన ఉందని చెప్పవచ్చును.

ఆదిశంకరుల అద్వైత సిద్ధాంతానికి ఆధునిక వైజ్ఞానిక నిర్వచనం. మూల రచయిత డా. పింగళి గోపాల్‌కి, అనువాదం చేసిన 'ఎలక్ట్రాన్'గారికి అభినందనలు. డా. గోపాల్ నుంచి మరిన్ని మంచి కథలు రావాలని నా అభిమతం.

- పాలెపు బుచ్చిరాజు (వడోదరా)

సాహితీ కృషీవలుడు శ్రీ శాయిగారికి
వయసులో పెద్దవారైతే నమస్కారాలు.
చిన్నవారైతే ఆశీస్సులు.

*(మన్నించాలి... మీ ఆశీస్సులు స్వీకరించలేని అశక్తుణ్ణి. - శాయి)*

నేను 70 సంవత్సరాలు నిండిన మానసిక యువకుడిని. నేను రిజర్వు బ్యాంకు హైదరాబాదులో (1967-72) పని చేయు కాలంలో ఆకెళ్ళ కోదండ రామమూర్తి (యామిని), ఎం. పార్థసారధి వంటి యువ రచయితల సాంగత్యంలో చక్కటి సాహిత్య గోష్ఠి ఎదురుగా ఉన్న ఆనాటి గోపి హోటల్‌లో ప్రతిరోజూ భోజన సమయంలో జరిగేది. తరచుగా చిత్రకారులు శ్రీ చంద్రగారు వచ్చేవారు.

*(ఆ రోజుల్లో, గోపి హోటల్లో ఇడ్లీ + కారప్పొడి... మీకు ఇప్పుడు కూడా నోరూరుతుందనుకుంటాను. చంద్రకూ, నాకూ గోపి చిరపరిచితం! - శాయి)*

ఆ ప్రేరణతో నేను కూడా కథలు వ్రాశాను - 'రాధిక' పేరుతో. అవి ఆంధ్రజ్యోతి, ఆంధ్రపత్రిక వంటి వారపత్రికలు, కొన్ని మాసపత్రికల్లో ప్రచురణకు నోచుకున్నాయి.

ఈ క్రింది సూచనలు సహృదయంతో స్వీకరించాలని కోరుతున్నాను.

శ్రీ బాపుగారు, శ్రీ ముళ్ళపూడి వెంకట రమణలు నిశ్చయంగా ఆరాధ్యదైవాలే! కానీ, దాదాపు వారి విషయాలతోటే పత్రిక నింపడం - అదీ 2 సంవత్సరాల పైగా కాస్త మొహం మొత్తింది.

*(నాకైతే వారిద్దరి సృజన గురించి స్మరించుకోవడం... రోజూ అన్నం తినడం లాంటిదే! లోకోభిన్నరుచి! అదంతే! - శాయి)*

శ్రీ సుధామగారు నిర్వహించే పజిలింగ్ పజిల్ నాకు చాలా ఇష్టం. కానీ, అడ్డం - నిలువు ఆధారాలు ప్రచురించడంలో చాలా నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఆధారాలు, సంఖ్యలు ఎగరగొట్టి మమ్మల్ని నిరాధారులుగా చేస్తున్నారు. ఇది దాదాపు ప్రతీ నెల జరిగే తంతు. అంత పెద్ద సైజు పత్రికలో గదుల్లో సంఖ్యలు చదవాలంటే భూతద్దం తప్పనిసరి. కాస్త పెద్ద టైప్స్ లేవా?

*(ఆ సంఖ్యలు నాకు స్పష్టంగా కనిపిస్తుంటాయి. మరి*

*మీకు...?? పొరపాటు అంటూ చేయకపోతే... ఇదే అత్యుత్తమమని అనుకుంటే మరి భవిష్యత్తులో మరేమీ చేయలేము. 'దిసీజ్ మై బెస్ట్ వర్క్' అనేవరైనా అంటే దాంతో వారి సృజన సమాధి అయినట్లే కదా! – సం॥)*

వన్నెగలిగిన మాసపత్రిక మా 'రచన'. దీనికి పేపరు సైజుతో పని లేదు. అంత సైజూ అక్కరలేదు. కాగితం, తద్వారా ఖర్చు ఆదా అవుతుంది.

ఇది కేవలం నా అభిప్రాయం మాత్రమే!

– మహంకాళి రామచంద్రరావు, 9949149509 (హైదరాబాదు)

మే సంచికలోని *'అద్వైతం'* అనువాదం అన్నారు కానీ చదువుతుంటే అలా అనిపించక అచ్చపు తెలుగు కథేనని భాసించేలా హృద్యంగా, సరళంగా సాగింది. సమకాలీన యువత మనసుల్లోని అనిశ్చితను సందిగ్ధతను సునిశితంగా విశ్లేషిస్తూ, ఆ సంక్లిష్ట భావాలను సహృదయతతో అన్వయిస్తూ సాగిన కథావస్తువు తీరు మనసుల్ని ఆకట్టుకునేలా ఉంది. సాధారణ ఆకర్షణనుండి అలౌకిక అద్వైతప్రేమ తత్వానికి కథానాయకుని ప్రగతిని ప్రతిపాదించిన కథా శిల్పం మనోజ్ఞం. ఇంత చక్కని కథనందించిన 'రచన'కు, అనువాదకులకు, రచయితకు అభినందనవందనాలు.

– రామమూర్తి వి. కంచి *(బెంగుళూరు)*

**ప్రారంభం నుంచి నేటి వరకు... ఒక్కటే పంథా!**

'రచన'కు పాతిక సంవత్సరాలంటే ఆశ్చర్యం వేస్తుంది. ఆనందం కలుగుతున్నది.

సీరియస్ సాహిత్యానికి పాతికేళ్ళుగా చేతులడ్డుపెట్టి నిలుపుకు(తు)న్న పాఠక మహాశయులను అభినందించాలి.

నేను 'రచన'తో... దాదాపు ఇరవై సంవత్సరాలుగా ప్రయాణం చేస్తున్నాను. ప్రారంభ సంచికలు కొన్ని 'మిస్' అయ్యాను. ఏ సుముహూర్తంలో 'రచన'ను చూసానో ఈనాటి వరకు నిత్యం ఆనందపు ప్రయాణం కొనసాగుతూనే ఉంది. *'భారతి'* తరువాత ఆ స్థాయిలో చక్కని కథలను, కొన్ని ప్రత్యేక సంచికలను, మరికొన్ని 'మరీ ప్రత్యేక సంచికలను' వెలువరించిన శాయిగారి దీక్షాదక్షతలను కొనియాడటానికి అక్షరాలు చాలవు. ముఖ్యంగా 'బాపు' పైన తీసుకు వచ్చిన ప్రత్యేక సంచికలను వర్ణించడానికి ఆదిశేషువుకు మాటలు చాలవనుకుంటాను.

నాకు తెలిసినంతవరకు, 'రచన' ఏనాడు తాను నిర్దేశించుకొన్న 'మూలాలను' వదలలేదనిపిస్తుంది. తాననుకున్న విధంగానే, లక్ష్యాల కనుగుణంగానే పాఠకులకు చేరువ కాగలిగింది తప్పా, వ్యాపార విలువలను ఆశ్రయించలేదు. విలువలను కోల్పోలేదు. ఉత్తమ విలువలతో, సాహితీ సృజనకు పెద్దపీట వేస్తూనే వస్తున్నది. 'కొంతమంది రచనలే వస్తున్నా'యనే అపప్రధ ఉంది. కాని... క్రొత్తగా రాసేవారేరి ...? నాకు తెలిసిన ఎందరో సంపాదకుల 'మాట కూడా ఇదే...!'. యువతకు ప్రాధాన్యతను ఇవ్వాలనే శాయిగారి సంకల్పం నెరవేర్చే 'సీరియస్ సాహిత్య సృజనపరులైన యువత కలం పట్టిన దాఖలాలు లేవు. రాస్తున్న వారంతా పాతవారే... అపవాదులు వేసేవారంతా వాస్తవాలు తెలియని వారు కాదు... తమతమ 'అసంతృప్తులను' బయటకు చెప్పలేనివారు కావచ్చు... విపరీతమైన ప్రేమాభిమానాలు కల వారు కావచ్చు.

గడిచిన రెండున్నర దశాబ్ధాలుగా 'రచన'తో నడుస్తున్న నాకు, *'పత్రిక వస్తుందా? రాదా?'* అనే ప్రశ్న ఎన్నోసార్లు కలిగింది. అయినా శాయిగారు ఓ 'భగీరధుని'లా నిరంతర గంగా ప్రవహానికి (పుస్తక ప్రచురణకు) కృషి చేశారు. ఇప్పుడు రెగ్యులర్‌గా... చక్కని కథలతో వస్తున్నది. ఎంతో సంతోషం.

కొన్ని సంచికలు లేకపోయినా... దాదాపు అన్ని సంచికలు నా స్వంత గ్రంథాలయంలో ఉన్నాయి. నన్ను... నిరంతరం తమ అభినందనలతో... ప్రోత్సహిస్తున్న వసుంధర గారికి, శాయిగారికి ఎంతగా కృతజ్ఞతలు చెప్పుకొన్న తక్కువే ...! వసుంధరగారు 'నా కథలకు' సాహితీవైద్యం చేసారు. తరువాత 'మీకంటూ ఓ కథా రచన పద్ధతి ఉంది. దానిని కంటిన్యూ చేయండి. బాగుంది' అంటూ ఇచ్చిన 'సర్టిఫికేట్' గొప్ప గొప్ప పురస్కారాలు కన్నా గొప్పదని నా భావన. ఇటువంటి శీర్షిక నాకు తెలిసి ఏ పత్రికా ఇంత కాలం నిర్వహించలేదు. నిర్వహించలేరు... అందుకు వారిరువురిని అభినందించాల్సిందే!

చివరగా...

శాయిగారు మడమ తిప్పని గొప్ప సాహితీ కృషీవలురు. నిరంతర సాహితీ సృజనా 'నిత్యాగ్నిహోత్రులు'. పత్రిక ఏ ఆశయాలతో ఏర్పాటు చేసారో, దానిని మరువకుండా, అనుసరిస్తూనే నిరంతరం నిత్యనూత్నమైన ఒరవడిలో... దారి తప్పకుండానే పత్రికను తన 'మానస పుత్రిక'గా తీసుకు వస్తున్నారు. 'విమర్శ' సులభం... అర్థం చేసుకొని అనుసరిస్తూ అభిమానించటమే కష్టం. కాకపోతే మొదటి వర్గం పాఠకులే ఎక్కువైపోయారు. పుస్తకం చదవకుండానే ఏదో ఒక ముద్ర వేసి విమర్శిస్తారు.

'రచన' ఏభై యేళ్ళ పండగకు కూడా నేను రాయాలని ఆశిస్తాను. శాయిగారి ఆశీస్సులు నాకు నిరంతరం అందాలని కూడా కోరుకుంటాను.

'రచన' నిరంతరం మరెన్నో క్రొత్త క్రొత్త హంగులతో

మరింతగా చందాదారులతో వెలుగుతూ ఉండాలని మన సారా కోరుతూ...

అభినందనలతో...

– భమిడిపాటి గౌరీశంకర్ (నరసన్నపేట)

*(మరోసారి బాపు–రమణల జంట వాద్యకారులు చెవులు గింగుర్లెత్తిస్తున్నారు. – శాయి)*

నేను గత ఎన్నో ఏళ్ళుగా 'రచన' చందాదారుడను. చందా నెంబర్ 3254 అప్టు–296. ఈ సంగతిని గమనించిన నేను 6–1–17న ఎస్‌బిఐ, బీచ్ రోడ్ బ్రాంచ్ అకౌంట్ నుండి 24 సంచికలకుగాను రూ. 700/– 522637 నెంబరు గల మల్టిసిటీ చెక్ ద్వారా పంపినాను. వివరాలు 7–1–17న రిజిస్టర్ లెటర్ ద్వారా మీకు తెలియపర్చాను.

నేను గ్రామాంతరం వెళ్ళి ఏప్రిల్ 15న తిరిగి విశాఖ పట్టణం వచ్చాను. నాకు ఫిబ్రవరి 17 సంచిక 297 మాత్రమే వచ్చినది. చందా పునరుద్ధరణకు మీ ఆఫీసు నుండి ఒక ఉత్తరం కూడా వచ్చినది (డేట్ లేదు).

ఇక్కడ నా బ్యాంక్ వారిని సంప్రదించగా మీరు నేను పంపిన చెక్ ఆంధ్రా బ్యాంకు వారి ద్వారా కాష్ (19–1–2017న) చేసుకున్నారని తెలిసినది.

కానీ జరిగిన పొరబాటు సరిదిద్దుకొని నాకు మార్చి, ఏప్రిల్ సంచికలు మే నెల పత్రికతో బాటు పంపగలరు.

ఇందుతోబాట నా బ్యాంక్ స్టేట్‌మెంట్ మరియు మీ ఆఫీస్ ఉత్తరం జతపరచుతున్నాను.

సంచికలతో బాటు నా చందా నెంబరు కూడా పంపగలరు...

– పొన్నపల్లి రామకృష్ణారావు *(విశాఖ)*

(మీ ఉత్తరం 29–4–2017 చందా పొడిగింపు గురించి. మీరు పంపిన చెక్ అందడం, మీ చందా కాల పరిమితి 296 నుంచి 320 వరకూ పొడిగించడం జరిగింది. మీరు అందుకున్న రిమైండర్ అంతకు ముందెప్పుడో పోస్టు చేయబడినదై ఉంటుంది. మీరు నేను పంపిన రిమైండర్ కాపీ + మీ బ్యాంకు స్టేట్‌మెంట్ పంపండం – ఎందుకండీ అవన్నీనూ – ఒకసారి ఫోన్‌లో చెప్తే వివరించే వాడిని గదా! 'రచన' చందాదారుల మీద నాకు ప్రగాఢ విశ్వాసం. నేనెప్పుడైనా పొరపాటు చేసినా, వారు చెప్పగానే వెంటనే సరిదిద్దుకోవడం నా నైజం!

మీ చందా కాలపరిమితి పొడగించబడకుండా ఉండి ఉంటే మీ పేరు కూడా మే సంచికలో ప్రచురించబడిన (రు. 450/– పంపమని) పేర్లతో పాటుగా ఉండేది. ఏదేమైనా మీకు కలిగిన అసౌకర్యానికి మన్నించండి.

– సం॥)

మే నెల 'రచన' వచ్చినది. చందా విషయంలో మీరు మార్పు చేస్తున్నట్లు తెలుస్తున్నది. 93వ పేజీలో లిస్ట్‌లో నా పేరు గలదు. (నా సబ్ కోడ్ నెం. 1411). రూ. 450/– జూన్ 2017లోగా పంపమని తెలిపినారు.

నేను డిసెంబర్ 2014 నెలలో మీకు రూ. 700/– స్వయంగా మీ ఆఫీసుకు వచ్చి ఇచ్చాను, 2 సంవత్సరములకు చందా పొడిగింపుకై. తిరిగి నవంబర్ 2016లో చందా పొడిగింపుకై రూ. 700/– పంపాను. ఆ నెలలో మీకు రూ. 2000/–కు చెక్ పంపాను.

రజతోత్సవ విహంగా వీక్షణం స్పెషల్ సంపుటికై 1116/–, 2 సంవత్సరాల చందాకై 700/–, అవుట్ స్టేషన్ చెక్ క్లియర్ అయినందుకు 60/–, మిగిలిన బ్యాలెన్స్124/–లు రజతోత్సవ విహంగ వీక్షణం సంపుటిని రిజిష్టర్ పోస్ట్‌లో పంపమని కోరుతూ, దానికై రిజిష్టర్ పోస్ట్ ఛార్జీలుగా వాడవలెనని వ్రాసియుంటిని.

బహుశా ఈ డబ్బులు మీరు చందా అకౌంట్‌లో జమ చేయలేదని భావిస్తాను.

నవంబర్ 2016లో 2 సంవత్సరాలకు చందా పొడిగించగా 2018 వరకు నా చందా ఉన్నది కదా! కాని 2017లో చందా పూర్తగుచున్నట్లు మీరు వ్రాసినారు. దయతో క్లారిఫై చేయగోర్తాను. మరి ఏ ఇతర కారణములతో రూ.450/– పంపాలని అంటే తప్పక పంపగలను.

*(మీరిచ్చిన వివరాలన్నీ సరిగ్గా సరైనవే! మీరు చెల్లించిన సొమ్ములన్నింటినీ గణనలోనికి తీసుకోవడం జరిగింది. అందుమీదట మీ చందా కాలపరిమితి 319 సంచిక వరకూ ఉంది. 320 వరకూ ఉండి ఉంటే మీ పేరు రు. 450/– జాబితాలో వచ్చి ఉండేది కాదు. సరికొత్త ప్రణాళిక తయారు చేయడంలో భాగంగా అందరి చందా కాలపరిమితి డిసెంబరు నెలలో పూర్తి అయ్యేటట్లుగా చూస్తున్నాము. అందుకుగాను రు.450/– పంపమని కోరడం జరిగింది. – సం॥)*

ఫోన్‌లో ఇదంతా మాట్లాడాలంటే కుదరదని లెటర్ వ్రాస్తున్నాను. దీనికీ జవాబు మీరు ఫోన్‌లో తెల్పినా, లెటర్ వ్రాసినా చాలు.

మీరు పోస్ట్ ఆఫీస్ వారితో ఇబ్బందులు పడ్తున్నట్లు వ్రాస్తున్నారు. దానికి ప్రత్యామ్నాయంగా మీరు ఏమైనా చర్య తీసుకుంటున్నారా? మీరు ఏ పోస్టాఫీసులో 'రచన' పోస్ట్

## మీ ఫోన్ నెంబరు ?... దయచేసి తెలియజేయండి!

*'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'* భారీగా తయారౌతున్న కారణంగా దాన్ని కొరియర్/ట్రాన్స్‌పోర్ట్ సర్వీస్ ద్వారా మాత్రమే పంపడం వీలవుతుంది.

అందుకు మీ చిరునామాతో పాటుగా ఫోన్ నెంబరు కూడా తప్పనిసరి.

ఈ సంపుటి ప్రచురణలో భాగస్వాములైన వారి ఫోన్. నెం.ల కోసం ఇదివరలో వారి నుంచి అందిన ఉత్తరాలనూ, పజిలింగ్ పజిల్ కూపన్లనూ వెదికిన మీదట కొందరి ఫోన్. నెం.లు దొరికేయి.

చాలామంది స్పందించి వారి ఫోన్ నెంబర్లు తెలియజేశారు. ఇంకా ఈ క్రింది కొద్దిమంది ఫోన్ నెంబర్లు మాకు తెలియరాలేదు. దయచేసి ఇ-మెయిల్/ఫోన్/ఉత్తరం ద్వారా తెలియజేయవలసిందిగా కోరుతున్నాము.

*- సంపాదకుడు*

- మంత్రవాది రామమూర్తి (ముంబయ్)
- పి.వి. రామారావు (హైదరాబాదు)
- సి.వి.ఎస్. రామకృష్ణ (హైదరాబాదు)
- జి. లక్ష్మీ అరుణ (మణిపాల్)
- కె.వి. సూర్యనారాయణ (సికిందరాబాదు)
- కె.ఎ. రాజు (హైదరాబాదు)
- ఎం.వి.కె. శర్మ (హైదరాబాదు)
- ఎన్. శ్రీరామమూర్తి (విశాఖపట్టణము)
- కె.ఆర్. రావు (విశాఖపట్టణము)
- కె.ఎస్.ఎన్. మూర్తి (చెన్నయ్)
- ఎమ్. కామేశ్వరమ్మ (విశాఖపట్టణము)
- ఎన్.సి.ఎస్. సుధారమ (డొంబివిలి)
- డి. ప్రభాకరరావు (హైదరాబాదు)
- నారాయణ చైతన్య (ఉచ్చిలి)
- ఆర్. గౌరి (హైదరాబాదు)
- ఆర్. పద్మావతి (బెంగుళూరు)
- ఎమ్. శ్రీలత (హైదరాబాదు)
- కె.వి. పద్మావతి/కే.బా. నాగరాజు (బెంగుళూరు)
- పి.పి. సారధి (హైదరాబాదు)
- వై. మైధిలీ కుమారి (హైదరాబాదు)
- సి. నారాయణ స్వామి (బెంగుళూరు)

చేస్తున్నప్పటికీ అక్కడి గుమాస్తాగాని, పోస్ట్ మాస్టర్‌గాని మీకు ఈ ఇబ్బందులు కల్గిస్తున్నారని నేను భావిస్తున్నాను. అయితే వారు మాత్రమే దీనికి అధికారులు కాదు.

మీరు సీనియర్ సూపరిండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్, హైదరాబాద్ వారిని కలిస్తే మంచిది. ఈ ఇబ్బందులన్నీ వివరంగా ఇంగ్లీషులో వ్రాసి వారికి ఇవ్వండి. డిటెయల్డ్‌గా ఎక్స్‌ప్లెయిన్ చేయండి. వారి పై అధికారి డైరెక్టర్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ ఉంటారు. వారిని కలిస్తే ఇంకా మంచిది. ఇంగ్లీషులో వ్రాసి తీసుకొని వెళ్ళమని ఎందుకంటే, వారు తెలుగు వారు కాకపోవచ్చు.

*(మీరు సెప్టెంబరు, 2016 సంపాదకీయం చదవలేదేమో! అప్పుడే మీరిప్పుడిచ్చిన సలహాలన్నీ పాటించడం జరిగింది. - సం॥)*

మీ మ్యాగజైన్‌లో ఇంగ్లీషు వాడకూడదన్నది నేనెరిగినంత వరకు తప్పు. మరికొన్ని మ్యాగజైన్‌లో మధ్యలో ఇంగ్లీషు ఆర్టికల్స్ వేస్తున్నారు.

*(తొలి సంచిక నుండీ 'రచన'లో అడపా దడపా ఆంగ్లం ప్రచురిస్తూనే ఉన్నాము. ఉత్తరాది 'బాబూస్' నుండి స్ఫూర్తి పొంది మన గుమాస్తాలు కూడా బాబూస్ రూపం సంతరించుకున్నారేమో! - సం॥)*

పోస్టేజ్ స్టాంప్స్, సబ్ పోస్టాఫీసులు వారి వద్ద లిమిటెడ్ స్టాక్ ఉంచుకొనుటకే ఆథరైజేషన్ ఉంటుంది. మీరు హైదరాబాద్ హెడ్ ఆఫీస్‌గాని సికింద్రాబాద్ జీపివోకిగాని వెళితే కావలసిన స్టాంప్స్ దొరుకుతాయి. లేదా నెలాఖరు వారంలో అక్కడి పి.ఎం.గారికి మీకు కావలసిన స్టాంప్స్ ఇండెట్ ఇస్తే తెప్పిస్తారు (స్టాంప్స్ డిపో నుంచి).

*(మేమెప్పుడూ హెడ్ పోస్టాఫీసుల్లోనే స్టాంపులు బల్క్‌గా కొంటూంటాం. సబ్ పోస్టాఫీసుల జోలి పోనే పోం! - సం॥)*

బల్క్ పోస్టింగ్ చేసే వారికి పూర్వం ఫ్రాంకిగ్ మెషిన్స్ ఉండేవి. ఇప్పుడు ఉన్నాయో లేదో నాకు తెలీదు.

మీకు సలహా ఇచ్చినందుకు వేరే విధంగా భావించవద్దు. పోస్టల్ డిపార్ట్‌మెంట్ నా మదర్ డిపార్ట్‌మెంట్ కదా!

*- ఎం.వి. రావు (కాన్పూర్)*

*(ఇదివరలో చాలాసార్లు మీకు పోస్ట్‌లో కాపి మిస్ అయిన సందర్భాలలో మీ డిపార్ట్‌మెంట్ వారి లీలల గురించి చేసిన కామెంట్స్ ఇప్పటికీ గుర్తున్నాయి. ఒకప్పటి సేవా సర్వీసు ఇప్పుడు బిజినెస్ సర్వీస్‌గా మారిపోయింది... ప్చ్!!! - సం॥)*

# ముఖ్య ప్రకటన!... చందాదారులకు సరికొత్త ప్రణాళిక!

**ఈ** మధ్య కొన్ని నెలలుగా 'రచన' పంపబడే కవరు మీద చందాదారుల చిరునామాతో బాటుగా సబ్‌కోడ్ నెం., చందా ఏ సంచికతో ముగుస్తుందోనన్న వివరాలు ఇవ్వలేకపోతున్నాము.

ఆ కారణంగా చాలామంది చందా కాలపరిమితిని పొడిగించుకోవడంలో ఇబ్బంది పడుతున్నారు.

అలాంటి వారు తరచుగా వివరాలు అడగడం, మేము చెప్పడం జరుగుతూ వస్తోంది.

*ఈ పరిస్థితికి దారితీసిన కారణాలు రచనాభిమానులకు విదితమే గదా!*

ఈ ఇబ్బందిని అధిగమించడానికి సరికొత్త ప్రణాళికను తయారు చేస్తున్నాము. దాని ప్రకారం చందాదారులు ఎలాంటి ఇబ్బందీ పడకుండా భవిష్యత్తులో ప్రతీ ఏడాదీ జనవరి నెలలో రొటీన్‌గా సొమ్ము పంపే వెసులుబాటు కలుగజేయడమే ఈ ప్రణాళిక ముఖ్య లక్ష్యం!

***అందులో భాగంగా –***

✪ **ఈ క్రింద పేర్కొన్న చందాదారుల కాలపరిమితి ఇప్పటికింకా పూర్తి కాలేదు.**
***కానీ రాబోయే 12 నెలల్లో పూర్తవుతుంది.***

కొత్త ప్రణాళిక అమలు కోసం, వీరందరూ కేవలం **రు.450/–** మాత్రమే **(జూన్ 20, 2017 లోపల)** పంపి, తమ చందాకాలపరిమితిని పొడిగించుకోవలసిందిగా కోరుతున్నాము.

సబ్‌కోడ్ నెం. గుర్తులేని వారికి ఈ జాబితాలో పేరు వెతుక్కోవడం అన్నది శ్రమతో కూడుకున్న పనే అయినా దయచేసి కొంచెం ఎక్కువ ఓపిక కొనితెచ్చుకోగలరు!

✪ *ఇప్పటికే చందాకాలపరిమితి పొడిగింపుకై వ్యక్తిగతంగా కొన్ని వందల మందికి రాసిన ఉత్తరాలు అందుకున్న వారి పేర్లు ఈ జాబితాలో లేవు.* వారు కూడా వెంఠనే స్పందించి **రు.700/–** మాత్రమే **(జూన్ 20, 2017 లోపల)** పంపి ఎప్పటిలా తమ సహకారాన్ని అందించగలరని ఆశిస్తున్నాము. *వీరందరికీ మరోసారి ఉత్తరాలు రాయడంగానీ, చెల్లింపు తేదీ పొడిగించడంగానీ సాధ్యం కాదని మనవి!*

✪ మీరు ఈ ప్రకటనకు స్పందించేటప్పుడు మీ ఫోన్ నెం. తప్పనిసరిగా తెలియజేయగలరు.

✪ *ఈ ప్రకటనకు సకాలంలో స్పందించిన వారికి మాత్రమే 2018లో 'రచన' అందుతుంది.*

✪ *స్పందించని వారికి మా దగ్గిర మిగులుగా ఉన్న వారి సొమ్మును చెక్కు ద్వారా వాపసు చేయడం జరుగుతుంది.*

✪ **సరికొత్త ప్రణాళిక వివరాలను అతి త్వరలో ప్రకటించగలము.**

0081 : ఎన్. రమణమూర్తి (శ్రీకాకుళం)
0259 : ఎస్.పి.శైలజ (చెన్నయ్)
0413 : ఎ.వి. రావు (నవీ ముంబయ్)
0452 : సి. రామచంద్రరావు (హైదరాబాద్)
0588 : ఎ. రామానంద (తిరుపతి)
0676 : ఎన్. సుధారాణి (హైదరాబాద్)
0755 : ఆర్. శ్రీనివాసన్ (చెన్నయ్)
0792 : అల్లంరాజు సత్యనారాయణ (థానే)
0885 : సి. కృష్ణారావు (శ్రీకాకుళం)
0900 : పి. నాగేశ్వరరావు (ముంబయ్)
1010 : కాశీ అమరజ్యోతి (హైదరాబాద్)
1182 : ఎ. గోపీనాథరావు (విజయనగరం)
1268 : ఎమ్.బి. రాజు (సికింద్రాబాద్)
1288 : సి. పూర్ణచంద్రరావు (హైదరాబాద్)
1356 : డి. కామేశ్వరి (హైదరాబాద్)
1366 : లక్ష్మి జూపూడి (హైదరాబాద్)
1379 : ఎ.శ్రీనివాసరావు (విశాఖ)
1408 : అక్షర స్కూల్ (కాకినాడ)
1411 : ఎమ్. వీరభద్రరావు (కాన్పూర్)
1473 : ఆర్. లక్ష్మి కమల (పోరంకి)
1485 : జి.ఎ. మంగాదేవి (హైదరాబాద్)
1486 : కె. లక్ష్మి తులసి (కాకినాడ)

1540 : ఎ. విజయామూర్తి (విశాఖ)
1553 : భమిడిపాటి గౌరీశంకర్ (నరసన్నపేట)
1564 : ఎస్. జె. కుమార్ (జెంషెడ్‌పూర్)
1609 : పి. సరోజాదేవి (బెంగుళూరు)
1610 : కె. నీరజ (సికింద్రాబాద్)
1641 : అవ్వా విజయలక్ష్మి (మచిలీపట్నం)
1643 : ఎన్. శ్రీధర్ (హైదరాబాద్)
1675 : బి.ఎస్. షెట్టి (హైదరాబాద్)
1745 : కె.టి. శాస్త్రి (బెంగుళురు)
1755 : జి.ఆర్.ఎల్.నారాయణ (విశాఖ)
1783 : ఎం. శంకరన్ (చెన్నయ్)
1822 : ఎం.వి. జానకిరాం (హైదరాబాద్)
1839 : ఎమ్. కుసుమ (న్యూ ఢిల్లీ)
1864 : ఎన్.సి.ఎస్. సుధారాణి (డొంబివిలి)
1871 : మాంటిస్సోరి స్కూల్ (కర్నూలు)
1891 : నాయుని కృష్ణమూర్తి (చౌడేపల్లి)
1909 : ఎమ్. హేమలత (హైదరాబాద్)
1928 : బి. ఉమాదేవి (ఖమ్మం)
1935 : బి.ఎల్.ఎన్. శాస్త్రి (హైదరాబాద్)
1951 : కె.వి.వి.ఎల్. అన్నపూర్ణ (హైదారాబాద్)
1967 : డి.ఎస్.ఆర్. ప్రసాద్ (సికిందరాబాద్)
2031 : టి. రాజేశ్వరి (విశాఖ)
2043 : బి. విజయవర్ధన్ (హైదరాబాద్)
2158 : పి.ఎల్.కె. శాస్త్రి (నవీ ముంబయ్)
2206 : కె.యఎస్. దేవి (మొహిత్ నగర్)
2210 : తాండ్యాల రామచందర్ (చెన్నూరు)
2211 : జె. సింహాద్రినాయుడు (కలిగొట్ల)
2216 : కె. బాలకృష్ణ (హైదరాబాద్)
2229 : లక్ష్మి. హెచ్ (హైదరాబాద్)
2235 : ఎస్. వైదేహి (భువనేశ్వర్)
2242 : వై.ఆర్. బెనర్జీ (హైదరాబాద్)
2286 : ఎస్.వి. చలం (న్యూ ఢిల్లీ)
2300 : పి. శ్రీధర్ గోపాల్ (పూణే)
2302 : కె. దుర్గాబాయి (జగదల్‌పూర్)
2313 : టి. విజయలక్ష్మి (విశాఖ)
2324 : డి. జగదీశ్వరి (ఏలూరు)
2354 : ఆర్.ఎ. శాస్త్రి (హైదరాబాద్)
2367 : ఎమ్.ఎస్. మూర్తి (నవీ ముంబయ్)
2368 : ఎస్.ఎస్. లక్ష్మి (కోబ్రా)
2420 : ఇ. వసుంధర (హైదరాబాద్)
2458 : కె.వి. భద్రయ్య (హైదరాబాద్)
2468 : జ్యోత్స్న (కె.జి.ఎఫ్.)
2474 : ఎమ్.వి. రమణారావు (శ్రీకాకుళం)
2482 : ఎం.కామేశ్వరమ్మ (విశాఖ)
2495 : జి.వి.ఎస్.ఎస్. రావు (ముంబయ్)
2503 : వి. వెంకట రమణయ్య (కడప)
2523 : పి.వి.వి. రామకృష్ణ (విశాఖ)
2544 : కావేరీ మణి జయంతి (విజయనగరం)
2564 : డి.జె. కుమారి (హైదరాబాద్)
2580 : కె. మురారి (చెన్నయ్)
2592 : ఎ.వి. సుబ్బారావు (హైదరాబాద్)
2593 : పేరి మహాలక్ష్మి (థానే)
2595 : కె.వి. ప్రసాద్ (హృషీకేష్)
2596 : జె.ఎస్. మూర్తి (హైదరాబాద్)
2606 : వారణాసి నాగలక్ష్మి (హైదరాబాద్)
2662 : యు.పి. శాస్త్రి (విజయవాడ)
2672 : పి.వి. రమణప్రసాద్ (హెదరాబాద్)
2673 : జె. సరోజ (హైదరాబాద్)
2674 : ఎన్. మురళీ నందన్ (వడోదర)
2679 : ఎం. రమేష్ (విశాఖ)
2683 : ఎం. శ్రీలత (హైదరాబాద్)
2726 : ఎస్. సుభాషిణి (హైదరాబాద్)
2763 : నెహ్రూ వి రాయప్రోలు (విశాఖ)
2767 : టి.ఎస్.ఎ. కృష్ణమూర్తి (మదనపల్లి)
2789 : మండా హేమలత (హైదరాబాద్)
2818 : ఎల్. ప్రేమసాగర్ (విశాఖ)
2827 : పి.వి.ఎస్. పద్మావతి (విశాఖ)
2830 : శారద చల్లా (హైదరాబాద్)
2850 : రాందాస్/పుష్పాంజలి జి (హైదరాబాద్)
2865 : కె.వి.ఆర్.రావు/రాజ్యశ్రీ (హెదరాబాద్)
2883 : వి. ప్రసూన (ఖాజీపేట్)
2893 : బి. జగన్నాథరావు (నాగ్‌పూర్)
2906 : సి.వి.ఎస్. రామకృష్ణ (హైదరాబాద్)
2931 : ఎ.వి.ఎల్.ఎన్. అప్పారావు (కాకినాడ)
2932 : కె. వసుంధర (హైదరాబాద్)
2933 : జె. సమతా శ్రీకాంత్ (బెంగుళూరు)
2936 : బి. సూర్యమోహన్ (బెంగుళూరు)
2953 : రాజ్యలక్ష్మి సేథ్ (హైదరాబాద్)
2961 : జి. శోభారాణి (బెంగుళూరు)
2966 : పి. నిర్మల (ముంబయ్)

2995 : సి. అపర్ణ (హైదరాబాద్)
3003 : లక్ష్మీ రాఘవ (కురబలకోట)
3011 : ఎన్. నీరజ (ముంబయ్)
3020 : ఆర్. హైమవతి (హైదరాబాద్)
3021 : అనపర్తి పద్మావతి (బొబ్బిలి)
3029 : గోగినేని మణి (విశాఖ)
3044 : ఎన్.బి.కె. మూర్తి (నవీ ముంబయ్)
3057 : విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటి (వి)
3060 : కె. రవీంద్రనాధ్ టాగోర్ (హైదరాబాద్)
3076 : వై. రాజ్యలక్ష్మి (హైదరాబాద్)
3087 : ఎస్. విమల (హైదరాబాద్)
3104 : టి. విమలాదేవి (హైదరాబాద్)
3113 : లలిత ఘంటసాల (పూణే)
3114 : కె.వి. రమణారావు (హైదరాబాద్)
3120 : సి. రేణు (సికింద్రాబాద్)
3123 : వాసిరెడ్డి నారాయణరావు (హైదరాబాద్)
3132 : వి. బాలమూర్తి (హైదరాబాద్)
3134 : జె.పి. శర్మ (విశాఖ)
3143 : బెడదకోట పద్మావతి (హైదరాబాద్)
3161 : కె.వి.ఆర్. సుబ్రహ్మణ్యం (హైదరాబాద్)
3166 : అరుణ చాగంటి (కోయంబత్తూరు)
3168 : డి.ఎల్. అన్నపూర్ణ (బెంగుళూరు)
3189 : జి.హెచ్.వి. ప్రసాద్ (నెల్లూరు)
3195 : కె. శివరామప్రసాద్ (ముంబయ్)
3201 : అచ్యుతుని మురళీకృష్ణ (కోఛి)
3209 : సి.వి.ఎస్. పద్మప్రియ (హైదరాబాద్)
3212 : కె.వి.ఎల్. నరసింహారావు (హైదరాబాద్)
3215 : పి. భాగ్యలక్ష్మి (గూడూరు)
3218 : ఎమ్. నాగమణి (చెన్నయ్)
3219 : ఎస్. ప్రమీలాదేవి (హైదరాబాద్)
3226 : సిహెచ్. మాధవి (నెల్లిమర్ల)
3231 : వి.ఎస్. మూర్తి (భీమవరం)
3242 : బి.వి. సూర్యకుమార్ (వడోదర)
3244 : ఎస్. జానకీ సుబ్రహ్మణ్యం (హైదరాబాద్)
3246 : వై. శ్రీలక్ష్మి (హైదరాబాద్)
3251 : డి.వి. రామారావు (హైదరాబాద్)
3252 : బి. విజయలక్ష్మి (ముంబయ్)
3257 : వి. రామసుబ్బయ్య (చీరాల)
3258 : వి. లలితాంబ (పర్లాకిమిడి)
3260 : టి.కె. ప్రసాద్ (వడోదర)
3261 : ఎమ్. రమాకాంత్ (వడోదర)
3266 : హెచ్. కె. రావు (మణిపాల్)
3285 : సి. రాధాకుమారి (నెల్లూరు)
3297 : సి.ఎన్. స్వామి (బెంగుళూరు)
3301 : ఐ.ఎస్.ఎస్.హెచ్. ప్రసాద్ (న్యూ ఢిల్లీ)
3330 : కె. పుండరీకాక్షుడు (హైదరాబాద్)
3337 : జెవిపిఎస్ సోమయాజులు (సికిందరాబాద్)
3343 : పి.ఎస్. రావు (నవీ ముంబయ్)
3344 : ఎమ్.ఆర్. రావు (హైదరాబాద్)
3370 : వై.ఎస్. కమలేంద్రనాధ్ (కాకినాడ)
3375 : పి. సత్యవతి (విజయవాడ)
3388 : వై. హర్షవర్ధనరావు (హైదరాబాద్)
3397 : ఎమ్. సుందర శివరావు (హైదరాబాద్)
3399 : ఇందిరా రాజ్‌గోపాల్ (ముంబయ్)
3402 : కె. విమలాదేవి (జనగావ్)
3405 : వి. ఆర్. కాలేజి (నెల్లూరు)
3410 : కె. విజభాస్కరరావు (హైదరాబాద్)
3411 : ఐ. రాజేశ్వరి (మహబూబ్‌నగర్)
3437 : ఎస్. రవి (కోల్‌కటా)
3438 : వి. బాలకృష్ణ (హైదరాబాద్)
3443 : ఎ. మురళి ముకుంద్ (హైదరాబాద్)
3445 : సి.ఎస్. శాస్త్రి (సికిందరాబాద్)
3452 : వై. కృష్ణమూర్తి (విశాఖ)
3453 : కె. సుభా రఘునాధ్ (ముంబయ్)
3456 : ఎన్. కల్యాణి (విశాఖ)
3460 : ఈడ్పుగంటి హసిత (ఖమ్మం)
3461 : వి.వి. సుబ్రహ్మణ్యం (విశాఖ)
3465 : వి. నిర్మల (హైదరాబాద్)
3468 : కె. శరత్ చంద్ర (హైదరాబాద్)
3473 : వై. మైధిలీ కుమారి (హైదరాబాద్)
3479 : కె. సీతారామమోహనరావు (నాండేడ్)
3487 : వసుంధర కృష్ణమూర్తి (చెన్నయ్)
3491 : వల్లభజోస్యుల జలజ (సికింద్రాబాద్)
3494 : ఎం.డి.వి.బి. వరప్రసాద్ (హనమకొండ)
3496 : సర్వా రామమోహన్ ప్రసాద్ (మచిలీపట్నం)
3498 : సిహెచ్.ఎస్. సీత (హైదరాబాద్)
3510 : సి.వి.పి. శర్మ (హైదరాబాద్)
3511 : డి. గిరిధర్ (సికింద్రాబాద్)
3512 : టి.సిహెచ్. హనుమాన్‌రావు (సికింద్రాబాద్)
3516 : కె.వి.ఎస్. శ్యామ్‌సుందర్ (హైదరాబాద్)

3519 : సి. రామమూర్తి (హైదరాబాద్)
3520 : ఎస్.వి. రమణి రావు (న్యూ ఢిల్లీ)
3522 : బి. శ్రీనివాసులు (చెన్నయ్)
3524 : ఆర్.ఎస్.ఆర్. వరలక్ష్మి (విశాఖ)
3530 : మద్దాలి ఎస్.కె.సి.జె. నెహ్రూ (భువనేశ్వర్)
3531 : జి. ఉమారావు (కాకినాడ)
3532 : పన్నాల పార్థసారథి (హైదరాబాద్)
3536 : ప్రిన్సిపాల్, వై.ఎన్. కాలేజి (నరసాపురం)
3536 : శశి సారది (సికింద్రాబాద్)
3545 : వల్లభాపురం జనార్దన (మహబూబ్‌నగర్)
3547 : ఎస్.వి. ప్రసాద్ (కాకినాడ)
3551 : వై.యస్. ప్రకాష్ (బినా : మ.ప్రదేశ్)
3554 : పి. శారదాంబ (హైదరాబాద్)
3559 : సి. రంగారావు (చెన్నయ్)
3560 : కె. రేవతి (హైదరాబాద్)
3561 : సి.ఎస్.ఆర్. వేణుగోపాలరావు (హైదరాబాద్)
3579 : పి. సురేంద్ర (చెన్నయ్)
3580 : ఎమ్.ఎస్. రామకృష్ణ (హైదరాబాద్)
3589 : కొండపల్లి వీరరాఘవరెడ్డి (విజయవాడ)
3591 : డి. లక్ష్మణరావు (విశాఖ)
3592 : శ్యామల సిహెచ్ (హైదరాబాద్)
3593 : జిఎస్ఆర్‌కె శాస్త్రి (చెన్నయ్)
3602 : డి. అశోక్ కుమార్ (విజయవాడ)
3616 : దేవరాజు వి.నరసింహారావు (హైదరాబాద్)
3617 : సీనియర్ సిటిజెన్స్ వెలఫేర్ అసో.(ఏలూరు)
3622 : తన్‌హార్ లైబ్రరీ (హైదరాబాద్)
3631 : కె. నాగవాణి (సికింద్రాబాద్)
3632 : పి. సత్యనారాయణ (విశాఖ)
3633 : సి. సుష్మ (న్యూ ఢిల్లీ)
3635 : జె.బి. గుప్తా (ముంబయ్)
3637 : ఎం. ఉదయలక్ష్మి (కరీంనగర్)
3638 : వై.వి. శివకాంత (అచ్యుతాపురం)
3639 : శింగరాజు రవీంద్ర (నందిగామ)
3642 : ఐ.పి. సుహాసిని (చెన్నయ్)
3643 : అమిరపు సీతారాం (బెంగుళూరు)
3644 : పి.వి.వి. సరస్వతి (హైదరాబాద్)
3645 : ఎస్. కృష్ణమూర్తి (బెంగుళూరు)
3647 : అల్లూరి సీతారామరాజు లైబ్రరీ (విజయవాడ)
3648 : సి.ఎస్. రావు (చండీఘడ్)
3649 : బి. వి. పద్మావతి (హైదరాబాద్)
3651 : వి. విమలారావు (చెన్నయ్)
3652 : వరలక్ష్మి (హైదరాబాద్)
3653 : మండవ కృష్ణచంద్ (విజయవాడ)
3654 : బి. శశికుమార్ (హైదరాబాద్)
3655 : ఏలూరి సుమతి (బెంగుళూరు)
3656 : ఎన్. రమాదేవి (స్టేషన్ ఘన్‌పూర్)
3657 : సి.వి.ఎన్. భగవాన్ (హైదరాబాద్)
3658 : న్యాయపతి శ్రీనివాస్ (అణుపురం)
3659 : ఎ. సుబ్బలక్ష్మి (జబల్‌పూర్)
3660 : డి. కోదండరామయ్య (దుర్గాడ)
3661 : సందీప్ దేశాయ్ (వడోదర)
3666 : సైదు ధనలక్ష్మి (హైదరాబాద్)
3667 : జి.వి.ఆర్.ఎస్. శర్మ (చెన్నయ్)
3668 : ఐ.ఆర్.సి.టి.సి. – ఎస్.సి. (సికింద్రాబాద్)
3668 : వెంకట్ చల్లా (న్యూ ఢిల్లీ)
3670 : గుర్రాల విమల (విశాఖ)
3671 : మల్లాది లక్ష్మి (సికిందరాబాద్)
3672 : వె. ఉషాకిరణ్ (ఆగ్రా)
3677 : పాలంకి దుర్గా వెంకటేశ్వర్లు (కాకినాడ)
3678 : ఎమ్. రాజరాజేశ్వరీదేవి (విజయవాడ)
3681 : ఎ. సుధాకర్ (హనమకొండ)
3582 : ఎన్. శసిధర్ (పూణే)
7013 : ఆర్.వి. చలపతిరావు (చంద్రపూర్)
7014 : జనార్ధన్ అంబల్ల (ముంబయ్)
7023 : టి. మధుసూధనరావు (బెంగుళూరు)
7048 : జలంధర (చెన్నయ్)
7054 : డి.ఎల్.ఎన్. రావు (బెంగుళూరు)
7056 : రమా ప్రభాకర్ అరికిరేవుల (హైదరాబాద్)
7057 : ఎమ్. నాగేంద్రమ్మ (హైదరాబాద్)
7058 : జె. గిరిజా శాస్త్రి(సికింద్రాబాద్)
7068 : బి. సుధాకరరెడ్డి (ముంబయ్)
7085 : చాగంటి గౌరీనాథ్ (హైదరాబాద్)
7095 : ఎన్. రవీద్రనాధ్ (హైదరాబాద్)
7097 : పొత్తూరి విజయలక్ష్మి (హైదరాబాద్)
7098 : ఎన్. నరసరాజు (హైదరాబాద్)
7110 : బి. నాగరాజారావు (చెన్నయ్)
7113 : సిహెచ్. ధవేజి (మార్మ గోవా)
7127 : వాసా ప్రభావతి (హైదరాబాద్)

✪

బాపిస్టుల కోసం

బాపిస్టుల సహకారంతో

బాపిస్టు తయారించిన

# బాపు

## ఉత్తర రచన

## తొమ్మిది 'రచన' సంచికల నవరత్నమాలిక

2014 అక్టోబరు-నవంబరు నుంచి 2015 ఆగస్టు వరకూ 'రచన' తొమ్మిది సంచికలను "బాపు ఉత్తర రచన" స్పెషల్‌గా వెలువరించడం జరిగింది.

ఈ ప్రత్యేక రచనలలో...

- అభిమానులకు, ఆత్మీయులకు బాపు రాసిన నవరసభరితమైన ఉత్తరాలున్నాయి.
- ఇంతవరకు ఎక్కడా కనిపించని బాపు రేఖాచిత్రాలు, వర్ణచిత్రాలు కనిపిస్తాయి.
- అలనాటి మన బాపుని రమణీయంగా స్మరింపచేసే కబుర్లూ ఉన్నాయి.

ఈ సెట్ మీ లైబ్రరీలో ఉంటే బాపురమణ కొంచంగా మీతో ఉన్నట్టే!

ఇవి బాపు ఇస్టుల సహకారంతో తయారైన విశిష్ట సంచికలు!

ఈ నవరత్నమాలిక మొత్తం వెరసి 1388 పుటలు.


ఈ తొమ్మిది 'రచన' సంచికల నవరత్నమాలిక కావల్సిన వారు ` 550/- పంపితే రిజిష్టరు పోస్టులో పంపుతాం.

పోస్టల్ ఖర్చులు మావే! వి.పి.పి. పద్ధతి లేదు.

మల్టీ-సిటీ చెక్/డిడి టు బి డ్రాన్ ఇన ఫేవర్ ఆఫ్ 'ఎమ్/ఎస్. రచన'

పేయబుల్ ఎట్ హైదరాబాద్ అండ్ సెంట్ టు :

1-9-286/2/పి, విద్యానగర్, హైదరాబాద్ - 500 044




ఎప్పుడూ ఇంతే - 86 (7-6-1961)

ఎప్పుడూ ఇంతే - 48 (1960)



# శృంగారనాయికలు

అష్టవిధనాయికల వర్గీకరణ మొట్టమొదట భరతముని (2వ శతాబ్దం-బిసి నుండి 2వ శతాబ్దం-ఎడి) సంస్కృతంలో రచించిన 'నాట్యశాస్త్రం'లో పేర్కొనబడినది. ఈ వర్గీకరణ వివరాలు తర్వాత రచనలైన *'దశరూపకం'* (10వ శతాబ్దం), *'సాహిత్య దర్పణం'* (14వ శతాబ్దం) మరియు ఇతర కామశాస్త్ర గ్రంథాలలో తెలిపాయి. కేశవదాసు హిందీలో రచించిన 'రసికప్రియ' (16వ శతాబ్దం) కూడా అష్టనాయికలను విశదీకరించిరి.


అష్టవిధనాయికలు భారతీయ చిత్రకళ, సాహిత్యం, శిల్పకళ మరియు శాస్త్రీయ నృత్య సాంప్రదాయాలలో తెలుపబడ్డాయి. మధ్యయుగపు చిత్రకళాఖండాలైన 'రాగమాల' చిత్రాలు అష్టవిధనాయికలను ప్రముఖంగా చిత్రించాయి.

భారతీయ సాహిత్యంలో జయదేవుడు 12వ శతాబ్దంలో రచించిన *'గీతగోవిదం'*లోను మరియు వైష్ణవి కవి *'వనమాలి'* రచనలలో రాధ వివిధ నాయికల భూమిక పోషించ, నాయకుడిగా శ్రీ కృష్ణుడు కీర్తించబడ్డాడు.

## 6. కలహాంతరిత

*కలహాంతరిత : 'కోపంతో ప్రియుని వదిలి, తర్వాత బాధపడే స్త్రీ'*

ఈమె కోపంతో కలహించి లేదా ద్వేషంతో లేదా తన యొక్క చపలత్వంతో ప్రియుని వదిలిన నాయిక. ఈమె ప్రియుడు గృహాన్ని విడిచిపోతున్నట్లుగా, తర్వాత నాయిక అందులకు బాధపడుతున్నట్లుగా చిత్రిస్తారు. మరికొన్ని సందర్భాలలో ఈమె ప్రియుని లేదా తానిచ్చిన మధువును తిరస్కరిస్తున్నట్లుగా చిత్రించబడినది. జయదేవుడు *'గీత గోవిందం'*లో ఒక సందర్భంలో రాధను కలహాంతరితగా వర్ణించాడు.




## 6. కలహాంతరిత

మనసార వలచి వచ్చినవాడు, నీ రేడు
తొగరేని మించు సోయగమువాడు;
లాలించినాడు, త న్నేలుకొమ్మనాడు-
చప్పగా వాయైన విప్ప వపుడు;
అవియేటి అలకలో! ఆ మూతిముడుపులు,
ఆ మొండిపట్టులు, ఆ బిగువులు!
ఇక నిప్పు డో యమ్మ! ఎన్ని నిట్టూర్పులు!
అసురుస్సు రనుటలు. అలమటలును!

ఓసి. ఇవియేటి చేతలే బై సిమాలి!
ఏరు విన్నను నవ్వగలారు లె"మ్మ
టంచు చెలిపల్క, తెలివొంది, అలవికాని
వెతల పాలౌచు కలహాంతరిత తపించు.

– దేవులపల్లి కృష్ణశాస్త్రి

స్వంతదారు. సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త : వై.వి.యస్.ఆర్.యస్. శాయి :: దూరవాణి : 27071500
చిరునామా : 'యడ్లపాటివారి ఇల్లు' ; 1-9-286/2/పి, విద్యానగర్ ; హైదరాబాదు - 500 044
ముద్రణ : చరిత ఇంప్రెషన్స్, 1-9-1126/బి ; అజామాబాద్ ; హైదరాబాదు - 500 020




వ్యంగ్యచిత్రకారుడు : పగడాల బాల కోటేశ్వరరావు (విజయవాడ)

100 RACHANA ENTINTI PATRIKA (MONTHLY) : JUNE, 2017 : RNI NO. APTEL/2001/4453 : Postal Regn. No. H/SE-745/2015-2017
DATE OF PUBLICATION : 27-05-2017 :: DATE OF POSTING : 1st (or) 2nd of Every Month






ఈ సంపుటి ప్రచురణ గురించీ, రచనాభిమానులైన పాఠకులను పరోక్ష భాగస్వాములను చేయాలన్న సంకల్పం గురించీ ప్రకటించినప్పుడు ఆలోచన కేవలం 400 పేజీలలో పాతికేళ్ల 'రచన'ను అత్యంత క్లుప్తంగా గుదిగ్రుచ్చాలని. కానీ పని మొదలు పెట్టిన తర్వాతగానీ తెలిసిరాలేదు – అది ఏనుగును అగ్గిపెట్టెలో ఇమడ్చాలన్నంత అసాధ్య ప్రయత్నమని.

ఎలా, ఏమిటీ తరణోపాయం అని వ్యాకుల పడుతుండగా ఈ బృహత్ ప్రయత్నంలో పరోక్ష భాగస్వామ్యం తీసుకుంటూ రచనాభిమానులు 'ఇదిగో మేమున్నా' మంటూ అనూహ్యంగా స్పందించేరు.

ఆ కారణంగా 'అత్యంత క్లుప్తత' వల్ల అనేకానేక మంచి రచనలను ప్రక్కన పెట్టేయాల్సిన పరిస్థితి నుంచి ఆనందోత్సాహాలతో బయట పడడం జరిగింది. అప్పటిదాకా చేసిన పనిని ప్రక్కన పెట్టి '*రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి*'ని సమగ్రంగా, సవివరంగా తయారించడానికి సరికొత్త ప్రణాళికను రచించడం జరిగింది. అలా ముందుకు సాగిపోతున్న కారణంగా విడుదలలో జాప్యం అనివార్యమైనా నిండుమనసుతో, 'ఏం పర్లేదు... మీ తృప్తి మేరకు తయారు చేయడానికి కావలసినంత సమయం తీసుకోండి... మీ నుంచి వచ్చే ఫలితం మీద మాకు ఎంతో నమ్మకముంది' అన్న చందాన చెప్పిన రచనాభిమానులకు వందనాలు! అందరి నమ్మకాన్నీ నిలబెట్టే విధంగా '*రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి*'ని సమగ్రంగా తయారుచేసే పనిలో తలమునకలైఉన్నామని మనవి!

'*రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి*' నాలుగు భాగాలుగా, దాదాపు 1200 పైచిలుకు పేజీలతో, 1/4 డెమి సైజులో, మంచి కాగితం మీద, వెలువరించడానికి సమాయత్తమవడం జరిగింది. బరువు దాదాపు **5** కేజీలు!

ఈ '*రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి*'ని ప్రచురణలో భాగస్వామ్యం పొందిన వారికి మాత్రమే పరిమితం చెయ్యాలని కూడా అనుకుంటున్న విషయం సర్వవిదితం! ఇప్పటికీ రోజూ అభ్యర్థనలు అందుతూనే ఉన్నాయి. ప్రతీ పనికీ ఒక ముగింపు ఉంటుంది గదా! అందుకే ఈ పథకం శ్రీ హేవిళంబి ఉగాది నాటికి పూర్తయినట్లు గమనించగలరు.

అయినా ఇక మీదట '*రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి*' కావాలనుకునేవారికి చిన్న వెసులుబాటు...

ప్రచురణలో భాగస్వామ్యం స్వీకరించిన వారి సంఖ్య నూటికి 8 అయినా, 98 అయినా సౌలభ్యం కోసం 100 కాపీలు ముద్రించడం జరుగుతుంది. ఆ కారణంగా ముద్రించే చివరి 100 కాపీలలో మరో 92గానీ 2గానీ కాపీల లభ్యత ఉంటుంది.

**ఈ ప్రతులకు కనీస మద్దతు ధర రు. 3,500/-** (కొరియర్ ఖర్చులతో కలిపి)**గా నిర్ణయించడం జరిగింది.**

**ఈ ప్రతులకు విదేశీ రచనాభిమానులకు కనీస మద్దతు ధర రు. 9,500/-** (కొరియర్ ఖర్చులతో కలిపి).

ఇంతకు ముందే భాగస్వాములైన విదేశీ చందాదారులు తామున్న చోటనే ఈ సంపుటి అందుకోవాలనుకుంటే వెంటనే సంప్రదించగలరు. లేదంటే ఇదివరలో తెలియబర్చిన వారి ఇండియా చిరునామాకు పంపగలము.

ఈమేరకు '*రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి*'ని స్వంతం చేసుకోదల్చుకున్న వారు ముందుగా ఫోన్‌లో సంప్రదించి, ప్రతుల లభ్యత నిర్ధారించుకొని మాత్రమే సొమ్ము పంపగలరు.

విదేశీ చందాదారులు సొమ్మును కేవలం ఇక్కడి బ్యాంకు చెక్కు ద్వారానే పంపవలసి ఉంటుంది.

పూర్తి చిరునామా, ఫోన్ నెం., ఇ-మెయిల్ ఐడి తప్పనిసరిగా ఇవ్వాలి.

'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' విడుదల తేదీ ప్రకటన కొరకు వేచి చూడగలరు.